ఇంకో విషయం ఏమిటంటే అక్కడ దక్షిణాఫ్రికా లోనూ, ఇక్కడ భారతదేశంలోనూ పాలిస్తున్నది బ్రిటిష్ ప్రభుత్వమే కనుక వారి స్వభావాన్ని వ్యూహాల తీవ్ర తను గాంధీజీ సులువుగానే బేరీజు వేయగలిగారు. 1906 సెప్టెంబర్ 11న దక్షిణాఫ్రికాలోని జోహాన్నెస్‌బర్గ్ పట్టణంలోని యూదుల థియేటర్ ఎంపైర్లో 3,000 మంది ఉన్న సమావేశంలో గాంధీజీ 'సత్యాగ్రహం' అనే తన నూతన పోరాట విధానాన్ని ప్రకటించారు. దక్షిణాఫ్రికా విజయంతో ఆయనకు ప్రపంచ ఖ్యాతి లభించింది. దీన్నే దక్షిణాఫ్రికా నాయకుడు నెల్సన్ మండేలా... భారతీయులు గాంధీని ఆఫ్రికాకు ఇస్తే, తాము మహాత్మునిగా పరిణమింప చేసి అందజేశా మంటూ మరో రకంగా వ్యాఖ్యానించారు.

సత్యాగ్రహ పోరాటం తీరు

'కాంతి కాంతిని తెస్తుంది, చీకటిని తీసుకురాదు! మంచి భావంతో చేసిన పని రెట్టింపు మంచిని తెస్తుంది!!'

అని గాంధీజీ 'యంగ్ ఇండియా' పత్రికలో 1920 అక్టోబర్ 13 సంచికలో రాశారు. లక్ష్యమే కాదు, లక్ష్య సాధనామార్గం కూడా శుభ్రంగా, అలాగే విపరిణామా లకు దారి తీయకుండా ఉండాలని భావించే ధోరణి ఆయనది. హింస, వినాశనం అనేవి అంతులేని వినాశక ప్రక్రియలని చరిత్ర లోతుగా గమనించిన గాంధీజీ ఎటు వంటి హింసకు తావులేని పోరాట మార్గాన్ని సృజిం చారు. 40 కోట్ల మంది జనాభా గల అప్పటి భారతదే శంలో దాదాపు 10 శాతం మంది స్వాతంత్ర ఉద్య మంలో పాల్గొనడం విశేషం. ఇటువంటి సంఘటన మరే దేశంలోనూ, ఏ కాలంలోనూ జరుగలేదు. అందులో మహిళలు, పిల్లలు కూడా ఉండటం మరింత గమనార్హం. మత విభేదాలు విస్మరించి ఎంతోమంది ముస్లింలు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనడం ఇక్కడ ప్రత్యేకంగా పేర్కోవాలి. గాంధీజీకి ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది సన్నిహిత క్రైస్తవ మిత్రులు ఉన్నారు. ఎలాంటి హింసకు తావులేకుండా దేశం మొత్తం ఒకే లక్ష్యం మీద పోరాడటం మనదేశంలో ఒక్క ఈ స్వాతం త్ర్యోద్యమ సమయంలోనే సాధ్యమైంది. అంతకు ముందు చరిత్రలో ఏనాడు భారత దేశ ఉపఖండం సమైక్యంగా నిలిచిన దాఖలాలు లేనే లేవు.






ఒక్క రాజకీయ స్వాతంత్ర్యం రావడమే సరిపోదు, దానికి తగిన రీతిలో సాంఘిక, సామాజిక చైతన్యం రావాలి; దానికోసం కూడా కృషి జరగాలనే ఉద్దేశంతో స్వాతంత్ర్య ఉద్యమంతోపాటు చాలా రకాల ఉద్య మాలు జరిగాయి. గ్రంథాలయాలు, గ్రామీణ వృత్తులు, రైతులు, వ్యవసాయం, ఆరోగ్యం, పారిశుద్ధ్యం... ఇలా చాలా వాటి గురించి పెద్ద ఎత్తున కృషి జరిగేలా చర్యలు తీసుకున్నారు. దానికి తగ్గట్టుగానే దేశంలో పలు ప్రాంతాల్లో గాంధీజీతో స్ఫూర్తి పొందిన ఎంతోమంది ఎన్నో రకాల సేవాకార్యక్రమాలు చిత్తశుద్ధితో పెద్ద ఎత్తున ప్రారంభించారు.

గ్రామసీమలకు విజ్ఞానం అందించాలని ప్రయ త్నాలు తొలి పదేళ్లలో గాంధీజీ ప్రారంభించారు. దీనికి నాయకత్వం వహించిన వారు సబర్మతి ఆశ్రమంలో మేనేజర్‌గా పనిచేసిన మగన్‌లాల్ గాంధీ. వీరు అర్ధంత రంగా కనుమూయడంతో ఈ కార్యక్రమాలు ఆగిపో యాయి. అలాగే ప్రకృతిని సంరక్షించుకొని కొంత సాయం పొందాలి, కానీ పూర్తి వినాశనం చేసే ధోరణిని విడనాడాలి అని గాంధీజీ చెప్పారు. ఈ ఆలోచనలు ఆధారంగా చేసుకుని జె సి కుమారప్ప 'గాంధియన్ ఎక నామిక్స్' అనే కొత్త సిద్ధాంత విభాగాన్ని సిద్ధం చేయ డంతో కుమారప్ప తోపాటు, మీరాబెన్, సరళాబెన్ మొదలైన వారు పెద్ద ఎత్తున నీటిని, భూసారాన్ని, పంటలను కాపాడుకునేందుకు కార్యక్రమాలు చేప ట్టారు. ఇటీవలి కాలపు పర్యావరణ ఉద్యమకారుడు సుందర్‌లాల్ బహుగుణ కూడా సరళా బెన్ అనుచర వర్గం నుంచి తయారైన వ్యక్తి కావడం గమనార్హం. తాగుడు సమస్యతో సమాజం ఎంత దిగజారిపోతుందో అధ్యయనం చేయడమే కాకుండా దాని నిర్మూలనకు పెద్ద ఎత్తున పోరాటం చేయించిన గాంధీజీ; మరొక దశలో ఈ దేశానికి తగిన విద్యా విధానం గురించి తన సహచరులతో చర్చించి, పరిశీలించి, శోధించి 'నయీతా లిమ్' విధానాన్ని ప్రతిపాదించారు. గాంధీజీ భావనలో మనిషి, అతడి మనసు ద్వారా సాధ్యమయ్యే మార్పు చాలా కీలకమైనవి.

గాంధీజీ ఉద్యమం బహుముఖీనమైనది. సమా జంలో ఉన్న ఏ మంచి గుణమైనా సంపదైనా నష్టపో కుండా ఉద్యమం సాగాలని, వినాశనం ఎంత మాత్రమూ తగదని ఆయన ఈ విధానాన్ని రూపొందిం చుకున్నారు. గోరఖ్‌పూర్ ప్రాంతం చౌరీచౌరాలో 1922 ఫిబ్రవరి 4న శాంతియుతంగా నిరసన చేస్తున్న సామాన్యులను పోలీసులు అకారణంగా కాల్చి చంపడం, దీనికి స్పందించిన ఆ ప్రాంతపు ప్రజలు పోలీస్‌స్టేషన్ ను తగలబెట్టడం, అందులో 22 మంది పోలీసులతోపాటు ముగ్గురు సామాన్యులు కూడా ఆహుతి కావడం గాంధీజీని కలచివేశాయి. ఇంత జనాభా ఉన్న దేశం మొత్తం హింసకు దిగితే అంతులే కుండా పోతుందని గుర్తించి గాంధీజీ ఆలస్యం చేయ కుండా సహాయ నిరాకరణ ఉద్యమాన్ని పూర్తిగా విర మించుకున్నారు. గాంధీజీ పోరాటం చేసిన సమయం రెండు ప్రపంచ యుద్ధాల మధ్య కాలపు విరామం. కను కనే ప్రపంచం యావత్తు గాంధీజీ శాంతియుత పోరాట విధానాలను చాలా జాగ్రత్తగా పరిశీలించి, శోధించి గౌరవించింది. 1930 లోనే 'టైమ్' మ్యాగజైన్ గాంధీ జీని 'మాన్ అఫ్ ది ఇయర్'గా ప్రకటించి ఆయన విధా నాలకు మరింత ప్రాచుర్యం కల్పిస్తూ చెల్లుబాటును పెంచింది.



**గాంధీజీ ప్రత్యేకత**

గాంధీజీ గతించిన ఏడెనిమిది దశాబ్దాల తర్వాత

